క్లుప్తంగా

సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో విశేష పూజలు



ప్రత్యేక అలంకరణలో సుబ్రహ్మణ్యస్వామి

సింహాచలం: అడవివరం దరి విజినిగిరిపాలెం లోని ఉమాచంద్రమౌళీశ్వరస్వామి ఆలయంలో వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి మంగళవారం విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు భక్తులు ఆలయానికి తరలివచ్చారు. స్వామివారి సన్నిధి చుట్టూ ప్రదక్షిణలు చేశారు. క్షీరాభిషేకం చేసి భక్తిశ్రద్ధలతో స్వామిని కొలిచారు. ఆలయ అర్చకులు ద్వాదశి సోదరులు, ఉదయ్‌కృష్ణశర్మ ఆధ్వర్యంలో ఈ పూజలు చేశారు.

వైభవంగా అప్పన్న నిత్యకల్యాణం



తలంబ్రాల ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి మంగళవారం నిత్యకల్యాణం విశేషంగా జరిగింది. ఆలయ కల్యాణమండపంలో ఉదయం 9.30 గంటల నుంచి ఈ కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ మూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను సింహాసనంపై అధిష్టింపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, కంకణధారణ, సంకల్పం, యజ్ఞోపవీతం, జీలకర్ర బెల్లం, మాంగల్యధారణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఉభయ దాతలకు కల్యాణ అక్షింతలు, ప్రసాదం, శేషవస్త్రాలను అర్చకులు అందజేశారు.

ఘనంగా భూలోకమాంబ వార్షిక పండగ



అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

పెందుర్తి: వేపగుంట బీసీ కాలనీలో కొలువుదీరిన భూలోకమాంబ అమ్మవారి వార్షిక పండగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి పసుపు కుంకుమలు, చీరలు సమర్పించి మొక్కులు చెల్లించారు. మధ్యాహ్నం జరిగిన అన్నసమారాధనలో దాదాపు మూడు వేల మంది అన్నప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం భారీ ఎత్తున మందుగుండు సామగ్రి, డప్పులు, వాయిద్యాలు, కోలాటాల నడుమ అనుపోత్సవం జరిపారు. గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

లక్ష్య సాధనకు సాంకేతిక పరిజ్ఞానం అవసరం



ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థులతో నారాయణమూర్తి, ప్రిన్సిపాల్ చంద్రశేఖర్

పెందుర్తి: ఆధునిక కాలంలో లక్ష్య సాధనకు సాంకేతిక పరిజ్ఞానం అవసరమని ఏపీ ట్రాన్స్‌కో చీఫ్ ఇంజినీర్ ఎస్. నారాయణమూర్తి అన్నారు. పెందుర్తి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో పీఎంకేవీవై 4.0 స్కిల్ కోర్స్ పూర్తి చేసుకున్న ట్రిపుల్ ఈ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు నారాయణమూర్తి చేతుల మీదుగా మంగళవారం ధ్రువపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోర్సు పూర్తి చేసుకున్న విద్యార్థులు తాము ఎంచుకున్న రంగంలో అత్యున్నత స్థాయిలో నిలవాలని ఆకాంక్షించారు. ప్రిన్సిపాల్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విభాగాల హెచ్‌వోడీలు వి.ఆర్.ఎల్ మూర్తి, కె.సత్తిబాబు, ఎం.నాగమణి, బి.శేషసాయి, బి.సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

కనుమురుగు

నాడు: గ్రామీణ ప్రాంతాల్లో మురుగు పారుదలకు అవసరమైన వీధి కాలువలు, ప్రధాన కాలువలు తగినన్ని లేని కారణంగా ప్రజలు ఇబ్బందులు పడేవారు. ఇళ్లలో ఉపయోగించిన వాడుక నీరు, వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేక రోడ్లపై నిలిచిపోయి నానా అవస్థలు పడేవారు. వీధి కాలువలు లేక మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి దోమలు, దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే వారు. తరచూ ప్రజలు అనారోగ్యాలతో అవస్థలు పడేవారు.

- గ్రామాల్లో సీసీ కాలువలు, డ్రైన్ల నిర్మాణం
- మురుగు, వరద నీరు ప్రవాహానికి లైన్ క్లియర్
- హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామీణ ప్రజలు

నేడు: 2019లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి దిశగా అడుగులు వేయడం ప్రారంభించాయి. పల్లెల్లో నివాసం ఉంటున్న ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పన కోసం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో పాటు గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా నిధులు విడుదల చేసి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేసింది. ఆ నిధులతో డ్రైన్లు, కాల్వలు నిర్మించి మురుగు కష్టాలకు చెక్ పెట్టింది.



మడకపాలెంలో నిర్మించిన సీసీ కాలువతో పాటు పైన వేసిన పలకలు

31 గ్రామాల్లో పనులు
ఖర్చు చేసిన నిధులు రూ.**3.56** కోట్లు
9 గ్రామాల్లో పనులు పూర్తి



ముత్యాలమ్మపాలెంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్‌లో నిర్మించిన కాలువ



ఇది కదా అభివృద్ధి

పరవాడ: మండలంలోని పలు గ్రామాలు ప్రగతి బాట పట్టాయి. మురుగు నీటితో ఇబ్బందులు పడేవారు. అలాంటి గ్రామాల్లో కాలువలు నిర్మించారు. మండలంలోని 31 గ్రామాలపరిధిలో గ్రామీణ ఉపాధి హామీ పథకం, గడపగడపకు మనప్రభుత్వం నిధులు రూ. 3.56 కోట్లతో సీసీ కాలువల నిర్మాణ పనులు పూర్తి చేసింది.

- ఇప్పటికే 9 గ్రామాల్లో రూ.44.50 లక్షలతో సీసీ కాలువల నిర్మాణం పూర్తయింది.
- మరో రూ.58 లక్షలతో 8 గ్రామాల్లో చేపట్టిన సీసీ కాలువల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.
- జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో 14 గ్రామాల్లో రూ.2.53 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ డ్రైన్ల నిర్మాణ పనులు పూర్తి చేశారు.



కొండవానిపాలెంలో నిర్మించిన కాలువ

గ్రామం	మంజూరైన నిధులు
వాడచీపురుపల్లి	రూ.13 లక్షలు
పోలిరెడ్డిపాలెం	రూ. 11 లక్షలు
గొల్లలపాలెం (రెండు పనులు)	రూ.15.30లక్షలు
ముత్యాలమ్మపాలెం	రూ.10.20లక్షలు
తిక్కవానిపాలెం	రూ.12.30 లక్షలు
మడకపాలెం	రూ. 9.30 లక్షలు
కొరంగివానిపాలెం	రూ.9లక్షలు
నాయుడుపాలెం	రూ. 6.30లక్షలు
సిమ్మన్నగారి దొడ్డి (2 పనులు)	రూ. 25.80 లక్షలు
పరవాడ(4 పనులు)	రూ. 66 లక్షలు
పి.బోనంగి(2 పనులు)	రూ.12 లక్షలు
గండివానిపాలెం	రూ. 9.30 లక్షలు
తానాం(2 పనులు)	రూ.27 లక్షలు
వెన్నలపాలెం(2 పనులు)	రూ.27 లక్షలు



రాముడిగారిదొడ్డిలో ఏర్పాటు చేసిన డ్రైనేజీ

గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో పూర్తి చేసిన పనులు

గ్రామం	నిధులు
చింతలగొర్లివానిపాలెం	రూ.7 లక్షలు
కట్టవానిపాలెం	రూ. 7.50 లక్షలు
వెన్నలపాలెం (3 పనులు)	రూ. 15లక్షలు
మడకపాలెం	రూ. 5లక్షలు
కన్నూరు(2 పనులు)	రూ. 10 లక్షలు

నిర్మాణ దశలో ఉన్న కాలువలు పనులు.. మంజూరైన నిధులు

గ్రామం	నిధులు
మడకపాలెం	రూ. 5లక్షలు
తానాం	రూ. 20లక్షలు
ముత్యాలమ్మపాలెం	రూ. 8లక్షలు
దిబ్బపాలెం	రూ. 4 లక్షలు
తిక్కవానిపాలెం	రూ. 6 లక్షలు
చీపురుపల్లి	రూ. 5 లక్షలు
గొర్లివానిపాలెం	రూ. 5 లక్షలు
విస్సన్నపేట	రూ. 5 లక్షలు



పరవాడ ఎస్సీ కాలనీలో రూ.16.50 లక్షలతో నిర్మించిన సీసీ డ్రైన్‌ను పరిశీలిస్తున్న నాయకులు

జగనన్నకు కృతజ్ఞతలు



మా గ్రామం వెన్నలపాలెం. నాలుగున్నరేళ్ల కిందట వరకూ వర్షం పడితే చాలు మా వీధి వర్షపునీరు, వాడుక నీరుతో బురదమయంగా ఉండేది. చీకటి పడితే దోమలు బెడద. భరించలేని దుర్వాసనతో ఇబ్బందులు పడేవారం. అప్పట్లో సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో మా గ్రామంలో కాలువ సమస్యకు పరిష్కారం లభించింది. రూ.27 లక్షల వ్యయంతో సీసీ కాలువతో నిర్మించడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. జగనన్నకు ప్రజల తరఫున ధన్యవాదాలు.
– వెన్నల నరసింగరావు, వెన్నలపాలెం

దోమలు, దుర్వాసన బెడద తప్పింది



ఎగువ ప్రాంతం నుంచి వచ్చిన వాడుక నీరు, వర్షపు నీటితో రాముడిగారిదొడ్డి మురుగుమయంగా ఉండేది. దీంతో దోమలు, దుర్వాసనతో అవస్థలు పడేవాళ్లం. మా అవస్థలు గుర్తించిన ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్ గ్రామంలో సీసీ కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. దీంతో సీసీ కాలువ నిర్మాణం పూర్తి చేసి మురుగు నీటి సమస్య పరిష్కరించిన ఎమ్మెల్యే అదీప్‌రాజ్ కృతజ్ఞతలు.
– కూండ్రపు దేముడు, రాముడిగారిదూరు.

ఏళ్ల నాటి సమస్యకు పరిష్కారం



శివారు గ్రామమైన కట్టవానిపాలెంలో అవుట్ లెట్ లేక వాడుకనీరు ఎక్కడికక్కడ నిలిచిపోతుండడంతో అవస్థలు పడుతుండేవాళ్లం. సమస్యను అధికారులు, నాయకుల దృష్టికి తీసుకువెళ్లాం. స్పందించిన ఎమ్మెల్యే అదీప్‌రాజ్ మా గ్రామంలో అవుట్‌లెట్ నిర్మాణానికి చర్యలు తీసుకున్నారు. దీంతో ఏళ్ల తరబడి ఉన్న సమస్య తీరింది. గ్రామంలో మరో వీధి కాలువ నిర్మిస్తే మరింత సౌకర్యంగా ఉంటుంది.
– కట్టా నాగేశ్వరరావు, కట్టవానిపాలెం

కాలువలు అభివృద్ధి చేశాం



మండలంలో ఎన్ఆర్ఈజీఎస్, గడప గడపకు మన ప్రభుత్వం ద్వారా ప్రభుత్వం మంజూరు చేసిన రూ.3.56 కోట్ల వ్యయంతో సీసీ కాలువలు అభివృద్ధి చేశాం. సీసీ డ్రైన్లు నిర్మాణంతో గ్రామీణ ప్రజలకు కష్టాలు తప్పాయి. కాలువల నిర్మాణంతో అనేక గ్రామాల ప్రజలు ప్రభుత్వంపై ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. మరికొన్ని పనులు వివిధ దశల్లో ఉన్నాయి.
– షణ్ముఖ, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్, పరవాడ

సీఎం జగన్‌తోనే మహిళా సాధికారత

- ఎంపీపీ సూర్యకుమారి
- మొగలిపురంలో రూ.20.69 కోట్లతో పనులు

సబ్బవరం: సంక్షేమ, అభివృద్ధి పథకాలను అవినీతికి తావులేకుండా పారదర్శకంగా ప్రజల చెంతకే చేరువ చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ బోకం సూర్యకుమారి అన్నారు. మండలంలోని మొగలిపురంలో వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి ఐడీ బాబు అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. కార్యక్రమంలో ఎంపీపీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనేక సంక్షేమ పథకాల ద్వారా మహిళా సాధికారితకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా మొగలిపురంలో రూ.20.69 కోట్లతో పలు సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. వ్యవసాయంతో పాటు అనేక వృత్తుల్లో పనిచేస్తున్న వారందిరికీ ఈ ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందిస్తూ ముందుకు సాగుతుందన్నారు. నవరత్నాలతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో మనమంతా మద్దతుగా నిలవాలన్నారు. అలాగే ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్‌రాజ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంక్షేమ పథకాల బోర్డును ఆమె ఆవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ప్రతినిధి కొటాన రాము,మండల జేసీఎస్ కన్వీనర్ సబ్బవరపు ముత్యాలనాయుడు, ఎంపీడీవో రమేష్ నాయుడు, తహసీల్దార్ సత్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు బోకం రామునాయుడు, పార్టీ మండల యువజన విభాగం అధ్యక్షుడు యడ్ల నాయుడు ఐ. గోపి,శిరపరపు అక్కునాయుడు,అంగటి సూర్యనారాయణ,గొర్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరిస్తున్న ఎంపీపీ సూర్యకుమారి తదితరులు

పక్కాగా పంటకోత ప్రయోగాలు

సబ్బవరం: పంట కోత ప్రయోగాలే దిగుబడుల లెక్కింపునకు ప్రామాణికమని జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రామారావు అన్నారు. మండలంలోని అసకపల్లిలో వరి పంట కోత ప్రయోగాలు చేసే విధానాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. మండలంలో 42 వరి పంట కోత ప్రయోగాలు లక్ష్యం కాగా ఇప్పటికే 18 వరకూ ప్రయోగాలు పూర్తి చేశారన్నారు.పంట కోత ప్రయోగాలు కచ్చితత్వంతో నిర్వహించాలని సూచించారు. గ్రామ వ్యవసాయ సహాయకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏడీ చంద్రశేఖర్ వర్మ, ఉప గణాంకాధికారి రాజేశ్వరరావు, శ్రీనివాసరావు, ఏఎస్‌వో రమాదేవి, గ్రామ వ్యవసాయ సహాయకులు అలేఖ్య, తదితరులు పాల్గొన్నారు.



పంట కోత ప్రయోగాలను పరిశీలిస్తున్న జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి రామారావు తదితరులు

సమగ్రంగా పంట నష్టం నివేదిక

పరవాడ: మిచాంగ్ తుపాను కారణంగా నేలకొరిన వరి పంటకు 33 శాతం నష్టం జరిగితే నమోదు చేయనున్నట్టు మండల వ్యవసాయాధికారి సీహెచ్. చంద్రావతి చెప్పారు. కలపాక శివారు స్వయంభూవరం నేలకొరిగిన వరి పంటలను మంగళవారం మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కోన రామారావు, వ్యవసాయాధికారి చంద్రావతి, సర్పంచ్ బొండా కనకారావులు పరిశీలించారు. రామారావు మాట్లాడుతూ తుపాను వల్ల తీవ్రంగా నష్టపోయిన రైతులకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ విస్తరణాధికారి ఎం.ఎస్.మూర్తి, సీహెచ్.అనిత పాల్గొన్నారు.



నేలకొరిగిన వరి పంటను పరిశీలిస్తున్న ఏవో చంద్రావతి, కోనరామారావు

అంగన్‌వాడీల నిరసన

సబ్బవరం: తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సబ్బవరం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రాజెక్టు కార్యాలయం వద్ద మంగళవారం నిరసన చేపట్టారు. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు రాష్ట్ర సంఘం పిలుపు మేరకు విధులు బహిష్కరించి నిరవధిక సమ్మెకు దిగనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు ఉప్పాడ సత్యవతి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు నైపుణ్యం కీలకం



మాట్లాడుతున్న రవిబాబు

పెందుర్తి: జీవితంలో అత్యున్నతస్థాయికి చేరుకోవాలంటే చదువుతో పాటు నైపుణ్యాభివృద్ధి కీలకమని జిల్లా యువజన సర్వీసుల శాఖ రిసోర్స్ పర్సన్ ఎస్.ఏ రవిబాబు అన్నారు. స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో జిల్లా యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో యువతకు కెరియర్ గైడెన్స్, వ్యక్తిత్వ వికాసంపై మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని చెప్పారు. సరైన కమ్యూనికేషన్స్ స్కిల్స్ లేక అనేక మంది ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారిస్తే అనుకున్న రంగంలో అగ్రస్థానంలో నిలబడతారని చెప్పారు. కళాశాల కార్యదర్శి టి.థియోఫిలాస్, ప్రిన్సిపాల్ ఫ్లోరా, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, రాజు, యువజన సర్వీసుల శాఖ ప్రతినిధి సూర్యప్రకాశరావు, సన్యాసిరావు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

కోలాట బృందానికి చీరల పంపిణీ



చీరలు అందుకున్న కోలాట బృంద సభ్యులతో నారాయణరావు

పరవాడ: పెదముషిడివాడ శివారు పచ్చికూరవానిపాలెం గ్రామానికి చెందిన కోలాట బృంద సభ్యులకు మంగళవారం సచివాలయ కన్వీనర్ అలమండ నారాయణరావు తన సొంత ఖర్చులతో చీరలు అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటలక్ష్మి, కళాకారులు పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన



అష్టదళ పద్మారాధనలో సిరులతల్లి

దాబాగార్డెన్స్ : బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి దేవస్థానంలో మంగళవారం 108 స్వర్ణపుష్పాలతో అష్టదళ పద్మారాధన నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కె. శిరీష, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, పలువురు ధర్మకర్తలు, ఏఈవో కె. తిరుమలేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

14న సహస్ర తులసిపూజ

కనకమహాలక్ష్మి దేవస్థానంలో ఈ నెల 14న సహస్ర తులసిపూజ నిర్వహించనున్నామని ఈవో కె. శిరీష తెలిపారు. ఈ ప్రత్యేక పూజలో పాల్గొనదలిచే భక్తులు పూజా రుసుం రూ.1500 చెల్లించి దంపతులు ఈ పూజలో పాల్గొనవచ్చని ఈవో పేర్కొన్నారు.

కనులపండువగా దీపోత్సవం



వెంకటాద్రిపై దీపాలు వెలిగిస్తున్న మహిళలు

పెందుర్తి: కార్తీకమాస ముగింపు అమావాస్యను పురస్కరించుకుని వెంకటాద్రిపై మంగళవారం అఖండ దీపోత్సవం కనుల పండువగా జరిగింది. కొండ దిగువన మెట్ల మార్గంతో పాటు శిఖరాన శ్రీవారి పాదాల వరకు భక్తులు దీపాలు వెలిగించారు. ఆలయ ప్రధాన అర్చకుడు మోర్తా రామానుజాచార్యులు ఆధ్వర్యంలో అడుగడుగునా వెంకటాద్రి గిరిపై దీపాలు వెలిగించడంతో కొండ కాంతులీనింది. ముందుగా శ్రీవారికి ప్రత్యేక పూజలు జరిపారు.

హరిహరక్షేత్రంలో..

సుజాతనగర్‌లోని హరిహరక్షేత్రంలో అమావాస్య సందర్భంగా కోటి దీపోత్సవం చేశారు. ముందుగా మహా శివునికి విశేష అభిషేకాలు, పూజలు జరిపారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని దీపాలు వెలిగించారు.



సుజాతనగర్‌లో కోటి దీపోత్సవంలో పాల్గొన్న భక్తులు

యోగా పోటీలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన

పరవాడ: గుంటూరులో ఈ నెల 9, 10, 11 తేదీల్లో యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాసన పోటీల్లో తానాం గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.అప్పలనాయుడు చెప్పారు. ఈ మేరకు మంగళవారం పాఠశాలలో ఎంపికైన విద్యార్థులను అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో బి.వైష్ణవి వెండి పతకం సాధించగా, ఎస్. కౌశిక రజత పతకం , జూనియర్స్ విభాగంలో పి.జ్యోతిక బంగారు పతకం సాధించిందని తెలిపారు. పంజాబ్‌లో యోగాసన భారత్ ఆధ్వర్యంలో ఈ నెల 18 నుంచి 22 వరకు జరిగే జాతీయ స్థాయి పోటీలకు వీరు ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ అప్పలనాయుడు చెప్పారు.



జాతీయ స్థాయి యోగా పోటీలకు ఎంపికైన విద్యార్థులతో ప్రిన్సిపాల్ అప్పలనాయుడు